సంపుటి: 1 | సంచిక: 227 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in శుక్రవారం, 17 మార్చి 2023

Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

అదానీ వ్యవహారంలో మోడీ తప్పించుకుంటున్నారు!

వారి మధ్య ఉన్న సంబంధాలు వెల్లడించాలి

పార్లమెంట్‌లో ఎందుకు మాట్లాడనీయరు

లోక్‌సభ స్పీకర్‌ది పక్షపాత ధోరణి

మోడీ ప్రభుత్వ తీరుపై రాహుల్ గాంధీ ఫైర్

న్యూఢిల్లీ మార్చి 16 (యుగార్థవాది) ప్రధాని నరేంద్ర మోడీ, గ్రమముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ మధ్య ఉన్న సంబంధాలేంటని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ రాహుల్ గాంధీ సూటిగా ప్రశ్నించారు. తాను ప్రశ్నలు మాత్రమే లేవనెత్తానని, సమాధానం చెప్పాల్సిన కేంద్ర ప్రభుత్వం ఎందుకు తప్పించుకుంటోందన్నారు. అదానీ విషయంలో కేంద్రం ఎందుకు మౌనం పాటిస్తోందన్నారు. షెల్ కంపెనీల్లో ఉన్న పెట్టుబడులు ఎవరివి..? అని ప్రశ్నించారు. అదానీ కంపెనీలపై అమెరికా షార్ట్ సెల్లింగ్ సంస్థ హిండెన్‌బర్గ్ రీసెర్చ్‌ను ప్రవేశపెట్టిన ప్రవేశపెట్టిన పెద్ద ఎత్తున ఆందోళనలు నిరసనలు చేస్తున్నా, ఎందుకు వివాదం చేయడం లేదన్నారు. పార్లమెంటు ఎంపీగా నభలో మాట్లాడే హక్కు తనకు లేదా..? అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. సభలో మాట్లాడకుండా తమను ఎందుకు అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అలాగే ఇప్పుడు ప్రశ్నిస్తున్నందుకే సభలో తనకు మైక్ ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్వెస్టిగేషన్ జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేస్తున్న ఒక్క నిమిషం ముందు సభను వాయిదా వేశారని రాహుల్ చెప్పారు. తాను దేశానికి వ్యతిరేకంగా ఎలాంటి ప్రసంగం చేయలేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ గురువారం స్పష్టం చేశారు. పార్లమెంటుకు హాజరయ్యే ముందులో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశాభ్యాల్లో భారత ప్రతిష్టను దెబ్బతీసేలా రాహుల్ వ్యాఖ్యానించారని, అదానీ వ్యవహారాలను ప్రస్తావించడం ద్వారా సభలోనూ విదేశాల్లోనూ కేంద్ర మంత్రులు దేశాన్ని అవమానిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని ప్రధాని మోడీకి లేఖ రాస్తానని, ఆయన మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరతానని రాహుల్ వెల్లడించారు.

ప్రధాని మోడీకి నోబెల్?

ప్రపంచ దేశాల మధ్య శాంతి నెలకొల్పే సామర్థ్యం..

నోబెల్ అవార్డ్స్ కమిటీ డిప్యూటీ చైర్మన్ అస్లే టోజే

న్యూ ఢిల్లీ మార్చి 16 (యుగార్థవాది)

ప్రపంచం శాంతిని, స్నేహాన్ని కోరుకోవడంలో ప్రధాని మోడీ ఎప్పుడూ ముందుంటారు. కరోనా మహమ్మారిని తరిమి కొట్టి దేశాన్ని ఆర్థిక సంక్షోభంలో పడనీయకుండా కాపాడారు. అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. అన్ని దేశాలతో స్నేహాన్ని కొనసాగిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో నోబెల్ శాంతి బహుమతి రేసులో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది ప్రకటించే అవార్డుల్లో ప్రధాని మోడీకే నోబెల్ శాంతి బహుమతి దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇటీవల నార్వేకు చెందిన నోబెల్ అవార్డ్స్ కమిటీ భారత్‌ను సందర్శించింది. నోబెల్ శాంతి బహుమతి విజేతను నిర్ణయించే ఈ కమిటీ డిప్యూటీ చైర్మన్ అస్లే టోజే ప్రధాని మోడీని ప్రశంసించారు. ఆయన ప్రపంచానికి చేస్తున్న సేవలను కొనియాడారు. యుద్ధాలు చేసే దేశాల వేళ కూడా యుద్ధాలను ఆపించగల సత్తా ఉన్నవాడని పేర్కొన్నారు. మోడీ లాంటి శక్తివంతమైన నేతకు ప్రపంచ దేశాల మధ్య శాంతి నెలకొల్పే సామర్థ్యం ఉందని కితాబిచ్చారు. మోడీ లాంటి నేత శాంతిని పెంచడంలో కీలక పాత్ర పోషించగలరని నమ్ముతున్నట్లు అస్లే టోజే వెల్లడించారు. మోడీ విధానాల వల్ల భారత్ సుసంపన్నమైన, శక్తివంతమైన దేశంగా మారుతోందని అస్లే అన్నారు. ప్రపంచాన్ని నడపగల గొప్ప అర్హత ఉన్న నాయకుడైన ప్రధాని మోడీ, ఈ ఏడాది అక్టోబర్‌లో ప్రకటించే నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకుంటారని అది చారిత్రాత్మకం అవుతుందని చెప్పారు.

తెలంగాణలో వడగండ్ల వాన

అన్నదాతకు తీవ్ర నష్టం

హైదరాబాద్, మార్చి 16 (యుగార్థవాది): తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గురువారం మధ్యాహ్నం నుండి భారీ వర్షాలు కురవడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. సంగారెడ్డి, వికారాబాద్ ములుగు జిల్లాలలో వడగండ్లతో కూడిన వర్షం పడింది. వికారాబాద్ జిల్లా మర్పల్లిలో ములుగు జిల్లా గోవిందరావు పేటలో వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. భారీ వర్షం తోపు వడగండ్లు కూడా పడడంతో చీడ్ల నీ మంచులా పరుచుకున్నాయి. వడగండ్ల వర్షానికి ఆయా జిల్లాల్లో మామిడి, వరి పంటలకు నష్టం వాటిల్లింది. హైదరాబాద్‌లో కూడా పలుచోట్ల ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. అంబర్ పేట, మలక్ పేట, ముషీరాబాద్, గాంధీ అనుమతి, కాంగ్రెస్ తదితర ప్రాంతాల్లో రాత్రి వరకు వర్షం కురిసింది. వర్షం కురుస్తుండగా వాలా ప్రాంతాల్లో మేఘాస్ఫోటనమై) కేటీ అలుకుంది. . తో వాహనదారులు ఈ వాహనాల ఓట్లు వేసుకొని ప్రయాణించాల్సి వచ్చింది.

2లో..

అసెంబ్లీ ముందు టిడిపి ఆందోళన

టీడీపీ సభ్యులతో కలసి పాల్గొన్న బాలయ్య

ఎమ్మెల్సీ అభ్యర్థుల ఏకగ్రీవం

2లో..

ఈడీ విచారణకు కవిత డుమ్మా

- లాయర్ ద్వారా ఇడి అడిగిన సమాచారం అందజేత
- ఉదయం మంచి న్యాయ నిపుణులతో మంతనాలు
- సుప్రీం ఆదేశాల మేరకు నడచుకుంటామని వెల్లడి
- మహిళగా తనుకున్న హక్కుల కోసం పోరాటం

2లో..

ఏపీ బడ్జెట్ రూ.2.80 లక్షల కోట్లు

- అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థికమంత్రి
- ఆర్థిక శాఖకు రూ.72,424 కోట్లు కేటాయింపు
- గృహనిర్మాణ శాఖకు రూ.6292 కోట్లు
- వైద్య, ఆరోగ్య శాఖకు రూ.15,882 కోట్లు
- బడ్జెట్ సందర్భంగా సభలో టిడిపి ఆందోళన
- సభ్యులను సస్పెండ్ చేశాక బడ్జెట్ సమర్పణ

అమరావతి మార్చి 16 (యుగార్థవాది) ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గురువారం 2023'24 ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రూ. 2,79,279 కోట్లతో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రతిపాదించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల సమగ్రాభివృద్ధి పథాలు అమలు చేయడానికి వార్షిక బడ్జెట్‌లో భాగంగా సంక్షేమానికి పెద్ద పీట వేసింది. వేదలకు సంక్షేమ పథకాలు అందించడమే

2లో..

ఆమె లిక్కర్ డాన్

- కేసీఆర్ కుటుంబంలో మొదటి వికెట్ కూతురు
- తరువాత కొడుకు, అల్లుడే

అన్న విజయశాంతి

2లో..

నేడు ప్రధానితో జగన్ భేటీ

నేడు ప్రధానితో జగన్ భేటీ

న్యూఢిల్లీ,మార్చి16(యుదార్థవాది)ఢిల్లీలో శనివారం పిఎం జగన్ ప్రధాని మోదీని కలుసు కోనున్నారు. ఎపికి సంబంధించిన పలు సమస్యలపై ప్రధానితో చర్చించే అవకాశం ఉంది. నేటి సాయంత్రం ఢిల్లీకి జగన్‌మోహన్‌రెడ్డి చేరుకొని పచ్చారు. ఒకవైపు బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న తరుణంలో జగన్ నడిగా హస్తిన టూర్ ప్రోగ్రాం ఫిక్స్ చేయడం వెనక కారణమేంటనేది సస్పెన్స్‌గా మారింది. తన పర్యటనలో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాలతో భేటీ అయ్యే అవకాశం ఉంది. అయితే కనీసం బ్లూటిక్ సమావేశాల నైతిక ముగియక ముందే, అసెంబ్లీ జరుగుతుండగానే జగన్ ఎందుకు టూర్ ప్లోగాల ఫిక్స్ చేసుకున్నారనేది ఏపీలో చర్చనీయాంశంగా మారింది. కోడికత్తి కేసులో నిందితుడు సహాయకుడు ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఎన్ఐఏ కోర్టు ఆదేశాల జారీ చేసింది. ఏప్రిల్ 10న విచారణకు హాజరుకావాలని విజయవాడ ఎన్ఐఏ కోర్టు స్పష్టం చేసింది. సీఎంతో పాటు వీపీ నాగేశ్వరరెడ్డి కూడా హాజరు కావాలని కోర్టు ఆదేశాలు ఇచ్చింది. మొన్న కోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. నేడు అర్థిక మంత్రి ఏపీ బ్లడెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బ్లడెట్ సమావేశం ఆమ్యంత వరకూ ఉండి వెంటనే నేటి సాయంత్రం అయన ఢల్లీి వెళ్లించుకు సన్నాహాలు చేసుకోవడం ఆసక్తికరంగా మారింది. కోడి కత్తి కేసు విచారణ నేపథ్యం లోనే సడన్‌గా జగన్ హస్తినకు వరుసవరుసగానూనే చర్చ నడుస్తోంది.

ఆమె లిక్కర్ డాన్

హైదరాబాద్ మార్చి16(యుదార్థవాది)కేసీఆర్ కుటుంబంలో మొదటి వికెట్ కూతురు కవిత నుంచే ప్రారంభమైందని.. తర్వాత కొడుకు, అల్లుడే ఉన్నారని టీజేసీ మహిళా నేత విజయశాంతి అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళకు రక్షణ లేదని విజయశాంతి విమర్శించారు. హిమ్ హోమ్ లో ఉంటూ సీఎం కేసీఆర్ 4వక్షల రూపాయల తీసుకుంటాడు.కానీ ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడని ఆరోపించారు. హైదరాబాద్ వనస్థలిపురంలో మహిళా దివోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆమె, మహిళకు మెళకి వెళ్లిని పనిచేశారని..ర్వరంగా ఉండాలని సూచించారు.అధికార పార్టి చుహిళా సర్పంచ్ పట్ల అనర్వంగా మాట్లాడిన ఓ ఎమ్మెల్యే పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఎమ్మెల్యే కవిత లిక్కర్ దాన్ అని వ్యాఖ్యానించారు కవిత. కవితను తిడి, సీబీఐ లు పిలిస్తే వెళ్లడు, తప్పు చేసి మహిళ అని తప్పించుకుందాం అనుకుంటున్నారని విజయశాంతి ఫైర్ అయ్యారు. కేసీఆర్ కుముంబం మొత్తం టీమినర్ మైండ్ ఉన్న నాయకులే అని ఆరోపించారు. గంజాయి, డ్రగ్స్ కు ఈ రాష్ట్రం అడ్డాగా తయారు అయిందని తెలిపారు. ఎమ్మెల్యేలు కూడా మహిళలను వదలకుండా వేధిస్తున్నారు. పిలాగైన సీఎం కేసీఆర్ మహిళలను ఇట్టుంది పెడుతున్న ఎమ్మెల్యేను సస్పెండ్ చేశాడా అని ప్రశ్నించారు. మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగినా కేసీఆర్ ఇదే విధంగా చలనం లేకుండా ఉంటున్నారని వ్యాఖ్యానించారు. అమరుల కోసమే పని చేయించుకొని అవతలికి పొమ్మనట్లు కేసీఆర్.. మహిళలు స్వతంత్రంగా బతికే స్వేచ్ఛను ఇచ్చే విధంగా సీఎం విధానాలు లేవని అన్నారు. కల్వకుంట్ల తండ్రీకొడుకులు మాట్లాడితే చిన్న పిల్లలు టీవీలు చూసే పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ కూతురు లిక్కర్ దాన్ గా మారిందని..మహిళకు ఎక్కువైన లిక్కర్ ఇవ్వే ఆలోచన మస్తుంది అని నిలదీశారు విజయశాంతి.

అసెంబ్లీ ముందు టిడిపి ఆందోళన

అమరావతి,మార్చి16(యుదార్థవాది) ఏపీ అసెంబ్లీలో టిడిపి సభ్యుల సస్పెన్షన్‌పై ఆ పార్టీ భగ్నమంది. అర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా టీడిపి సభ్యులను సస్పెండ్ చేసింది. ఈ సందర్భంగా అసెంబ్లీ మూందు టిడిపి నిరసనకు దిగింది. సమావేశాలకు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కూడా హాజరయ్యారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా అసెంబ్లీ వద్ద టీడీపీ చేపట్టిన ఆందోళనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'ఏపీలో దినాలు బ్లడెట్ .. జగన్ రెడ్డి కళకళ. ప్రజలు గిలగిల' అని రాసి ఉన్న ప్లకార్డు ను పట్టుకుని టీడీపీ సభ్యులతో కలిసి అసెంబ్లీకి బాలయ్య వచ్చారు.'అప్పుల అంధ్రప్రదేశ్' అని రాసి ఉన్న ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. మరోవైపు అసెంబ్లీ లాబీల్లో బాలయ్యను మంత్రులు బొత్స సత్యనారాయణ, అంబటి రాంబాబు, అమర్నాథ్ వల కలించారు. 'ఏం హీరో గారు' అంటూ బాలయ్యకు బొత్స అభివాదం చేశారు. ఇవాళ కోటు వేసుకు రాలేదేమంటూ మంత్రి అమర్నాథ్‌ను ఉద్దేశించి బాలయ్య చమత్కరించారు.

ఈడీ విచారణకు కవిత డుమ్మా

న్యూఢిల్లీ,మార్చి16(యుదార్థవాది) ఆడుదాం హస్తినలో హైదరాబాద్ సెంటిమెంట్. ఇడి విచారణకు హాజరుకావాలన్న కవిత గురువారం విచారణకు హాజరు కాకుండా మెయిల్ పెట్టారు. తన లాయర్ ద్వారా హేతు కారణం లేదని సమాచారం అందించారు. సమాజ విచారణకు మన బుజాలు ఉంటని, ఆ మేరకు కవిత హాజరు కావలం లేదని సిర్ణాయించిన సమాచారం. ఈ క్రమంలో ఆమె లాయర్ భరత్ ఇదే విషయం చెబుతూ కవిత ఇడి విచారణకు హాజరు కావడం లేదన్నారు. ఈ క్రమంలో ఢల్లీి తుగ్లక్ రోడ్‌లో కేసీఆర్ అధికారిక నివాసం వద్ద ఉదయం నుంచి హైడ్రామా నెలకొంది. ఢల్లీి లిక్కర్‌స్కాం కేసులో ఎసిపోస్టుమెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు ఎమ్మెల్సీ కవిత గైర్హాజరయ్యారు. ఎవర కవిత తాను హాజరుకాలేనని తెలిపినట్లు సమాచారం. అనారోగ్య కారణాలు, సుప్రీంకోర్టులో రాబాలు చేసిన పిటిషన్ విచారణను ఈడి అధికారులకు ఈ మెయిల్ ద్వారా పంపినిని అందుబాటు. మరో రోజు విచారణకు హాజరుకావాలని విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. ఈ నెల 11న జరిగిన విచారణ సమయంలో అడిగిన పత్రాలను న్యాయవాది భరత్ ద్వారా ఈడి అధికారులకు పంపారు. అయితే విచారణకు గైర్హాజరు కావడంపై ఈడి అంగీకరించే అవకాశం లేదని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. మహిళలను ఈడి కార్యాలయానికి పిలిచి విచారణ జరపడంపై ఆమె సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. సుప్రీం ఇచ్చే సూచనల తరహాలో కవిత ఇడి విచారణకు హాజరవుతారని అంటున్నారు. ఇకపోతే ఉదయం నుంచి కేసీఆర్ నివాసంలో కేటీఆర్, హరీష్ రావు తదితరులు న్యాయ సిపుణులతో చర్చించారు. వారిచ్చిన సూచనల మేరకే కవిత విచారణకు గైర్హాజరు యారు. ఈ నేపథ్యంలోనే ఢల్లీిలో నేడి ఉదయం నుంచే తీవ్ర ఉత్కంఠ నెలకొంది. నెల 11న కవిత తొలి విచారణకు హాజరైన సందర్భంలో కూడా ఇంతటి ఉత్కంఠ నెలకొన్నది లేదు. గురువారం ఉదయం నుంచి కూడా ఢల్లీిలో హైడ్రామా నడుస్తోంది. తొలుత ఉదయం 10 గంటలకు కవిత మెయిడిన్ ముందుకు రానుందటూ వార్త ఒకటి బయటకు వచ్చింది. ఆ తరువాత అది కాస్తా.. 10:30 కు మారింది. కానీ అది కూడా లేదు. ఇంకవరకూ ఆమె కేసీఆర్ నివాసం నుంచి బయటకు వచ్చింది లేదు. 11 గంటలకు ఈడీ ఎదుట హాజరు కావాల్సి ఉన్నా బయటకు రాలేదు. అసలు కవిత ఈడీ విచారణకు హాజరవుతారా? లేదా? అనేది ఇంకికంగా మారింది. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ నివాసంలో కవిత, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు తదితరులతో పాటు న్యాయ సిపుణులతో భేటీ అయినట్లు సమాచారం. అనంతరం ఈడీ కోరిన సమాచారాన్ని సీనియర్ న్యాయవాది, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సోమ భరత్‌తో ఈడీ అధిగిన సమాచారాన్ని పంపించారు. తన అనారోగ్య కారణాలతో పాటు సుప్రీంకోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉన్నందున తాను విచారణకు హాజరు కాలేనని తెలిపారు. ఎమ్మెల్సీ కవిత , బీఆర్ఎస్ పై కేంద్ర కక్ష కట్టిందని ఆమె లాయర్ సోమ భరత్ మిడియాకు వెల్లడించారు. ఈడీ విచారణకు రావాల్సిందిగా ఈనెల 6 గంటల్లోపే విచారణ జరపాలన్న నిబంధన తుందన్నారు. మహిళ హక్కులను కేంద్రం తుంగలో సోదందన్నారు. ఇంటి దగ్గర ప్రశ్నించాలన్న కవిత విజ్ఞప్తిని ఈడీ తిరస్కరించిందన్నారు. చట్ట ప్రకారం ఇంటి దగ్గరే విచారణ జరపాలన్నారు. ఈడీ లాంటి నోటీసు, జీట్, ఇమ్మలేదని కవిత లాయర్ భరత్ వెల్లడించారు. ఎమ్మెల్సీ కవితను.. ఆమె ఇంటికెళ్ళి విచారించాలని, సీఆర్పీసీ, ఎసీ లాందరింగ్ సెక్షన్ 15 కింద మహిళలను ఇంటికెళ్ళి విచారించొచ్చని.. ఆ నిబంధన కింది ఈడీ అధికారులకు చాక్కుదులు సమర్పించి నట్లు లాయర్ సోమ భరత్ తెలిపారు. ఈ విషయంపైనే సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేశామని మర్చి 24వ తేదీ విచారణకు వస్తుందని, కోర్టు యొచ్చట్లు సడుచు కుంటూ అన్నారు. గత విచారణలో ఈడీ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని, సెక్ పోస్ ఐలంచంగా తీసుకున్నారని ఆరోపించారు. మహిళలందరిన్ కేసులో సెక్షన్ 15 కింద మహిళలు 15 ఏళ్లలోపు పిల్లలను ఇంటికొచ్చి విచారించాల్సి ఉందని, అదే విధంగా సాయంత్రం తర్వాత ఎలాంటి విచారణ పూర్తి చేయాలని.. గత విచారణలో రాత్రి 8 గంటల 30 నిమిషాల వరకు ఇంకోలోనే ఉంచుకోవడం ఏపని అని ప్రశ్నించారు. ఈడీ అధికారుల విచారణ తీరు బాగోలేదన్నారు. మహిళగా తమకు ఉన్న హక్కులను కవిత ఉపయోగించుకుంటున్నారని.. హక్కులను ఉల్లంఘించాన్ని ప్రశ్నిస్తున్నారని చెప్పుకొచ్చారు. లాయర్ సోమ భరత్. ఇంతలో ఢల్లీి లిక్కర్ స్కాంలో విచారణ జరపాల్సిన వార్తల్లో నిజం లేదని మిడియాకు ఇచ్చారు. కవిత తరపున కొన్ని డాక్యుమెంట్లను ఈడీ అధికారులకు సమర్పించామని.. వివరించారు. సుప్రీంకోర్టులో పిటీషన్ పై విచారణ మార్చి 24వ తేదీ జరుగుతుందని, కోర్టు తీర్పును బట్టి తదుపరి కుంటామని కవిత లాయర్ తెలిపారు.

పేపర్ లీకులో అధికార పార్టీ నేతలు

కెటిఆర్ కుసున్నల్లోనే వ్యవహారం

బజెపిఐఎం కార్యకర్తలపై నాన్‌బెయిలబుల్ కేసులు
మండిపడ్డ బజెపి అధ్యక్షుడు బండి సంజయ్

హైదరాబాద్,మార్చి16 (యుదార్థవాది) టీఎస్పీఎస్సీ కుంభ్ర పేపర్ లీకేజీపై అందోళనకు దిగిన బీజేపీఎం కార్యకర్తలను అరెస్టు చేసి నాన్ బెయిలబుల్ కేసులు పెట్టడాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తప్పుబట్టారు. ఉండటం వేస్తని, వెంటనే కేటీఆర్ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ వెనుకవాళ్లంతా బీఆర్ఎస్ కార్యకర్తలేనని, వాళ్లందరూ ఏదో ఒక పదవిలో సంబంధం ఉన్నవాళ్లనని తెలిపారు. ఈ ఘటనలో కారణం అయిన నిందితులను బీఆర్ఎస్ పార్టీ కాపాడే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. అరెస్టే యిన కార్యకర్తలను పరామర్శించడానికి గురువారం చంచల్ గూడ సెంట్రల్ జైల్ కు వెళ్లిన బండి సంజయ్.. రాష్ట్ర ప్రభుత్వ పనితీరును తప్పుబట్టారు. సీఎం కేసీఆర్, కేటీఆర్ రాష్ట్రంలో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. తప్పు చేసినవాళ్లను వదిలిపెట్టి న్యాయం కోసం పోరాడుతున్నవాళ్లను అరెస్టు చేయడమేంటని ప్రశ్నించారు. దాదాపు ఏడుగురు బీజేపీఎం కార్యకర్తలను అరెస్ట్ చేసి వాళ్లపై నాన్ బెయిలబుల్ వారెంట్ పెట్టడంపై పోలీసులపై అగ్రహం వ్యక్తం చేశారు.కేటీఆర్ మంత్రిగా ఉంటాల్ ఓసారుకున్నప్పుడే పేపర్ అయ్యాయని మండిపడ్డారు. ధరణి స్కాం, పోయిన ఏడాది జరిగిన ఇంటర్ బోర్డు ఎగ్జామ్స్, ఇప్పుడు జరిగిన టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ వ్యవహారం కూడా కేటీఆర్ బంధీ తాలా కనుసన్నల్లోనే జరిగాయని మండిపడ్డారు. ఇవన్నీ జరుగుతున్నా కేటీఆర్ పై సీఎం కేసీఆర్ స్పందించక పోవడం హాస్యాస్పదం అని బండి అన్నారు. వనులు చేయ రానివాడు మంత్రిగా రాష్ట్రంలో సీఎం, కేటీఆర్, కవితకు ఒక రూల్, మిగిలిన వాళ్లందరికీ ఒక రూల్ నడుస్తుందని మీనుల్గించారు. పీటిన్లు టీసీ వలిలిపెట్టి న్యాయం కోసం అందోళన చేసినవాళ్లను నాన్ బెయిల బుల్ వారెంట్ కేసుంద అరెస్ట్ చేయడం ఎంటని ప్రశ్నించారు. వెంటనే పేపర్ లీక్ కు కారణమైనవాళ్లను సిట్టింగ్ జడ్జిలతో విచారణ జరిపించాలని తెలిపారు.

హాస్టల్ విద్యార్థులకు తీపి కబురు

30శాతం మేర మెస్ ఛార్జీలు పెంపు

కరీంనగర్,మార్చి16 (యుదార్థవాది) విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబి ద్ధమైన చర్యలు చేపడుతున్నరని హాస్టళ్లలో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు గుర్రాల తీపి కబురందించింది. ప్రతిపాద రెట్టింపే మెస్ ఛార్జీలను 30 శాతానికి పైగా పెంచాలని నిర్ణయించింది. ఇప్పటికే ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. కరీంనగర్ జిల్లాలోని ఐదు వేల మందికి లల్లీ చేహానుంటూ విద్యార్థి లోకం హర్షం వ్యక్తం చేస్తున్నది.పేద విద్యార్థులకు మెరుగైన విద్యనందించేందుకు పిలిగా నిధులు వెచ్చిస్తున్నది. ఈ దిశగా ప్రభుత్వ సంక్షేమ పగతి గృహాల్లో ఉంటూ చదువుతుంటున్న విద్యార్థులకు కాస్మాటిక్ ఛార్జీలను 30 శాతానికి పైగా మెస్ ఛార్జీలను పంపించాలని నిర్ణయించింది. ఈ మేరకు జిల్లాల నుంచి ప్రతిపాదనలు పంపాలంటూ ఆదేశించగా, అధికారుల యుద్ధప్రాతిపదికన నిర్ణయం చేసి పంపించారు. జిల్లాచ్చాప్రంగా సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో చదువుతున్న సేంద మందికి పైగా విద్యార్థులకు లబ్ధి చేకూరనున్నది. బడ్జెట్ క్రితం పెంచిన మెస్‌ఛార్జీలతో విద్యార్థుల బక్కుల్లు పదుకున్న విషయాన్ని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం భోజన రెట్టింపులు పెంచేందుకు కసరత్తు చేపట్టినట్లు తెలుస్తోంది. హాస్టళ్లతో పాటు గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మైనార్టీ సంక్షేమ శాఖలు బిల్లు స్థాయి అధికారులు తమ్మడిగా ప్రతిపాదనలు రూపొందించి, అంతిమంగా ఆమోదించారు. ఇప్పటికే పంపిన ప్రతిపాదనల ప్రకారం మెస్ ఛార్జీలు 750 నుంచి 1,050 వరకు ఉన్న మొత్తాన్ని 2017 18లో 950 నుంచి 1,500కు రాష్ట్ర ప్రభు త్వం పెంపింది. తరగతుల వారిగా బక్కీ విద్యార్థికి 31.50 నుంచి 50 వరకు పెరిగింది. ప్రస్తుతం నెలంది 7వ తరగతి వరకు 1,200, 8 నుంచి 10వరకు 1,500, పోస్టుమెట్రిక్ 2 వేల వరకు పెంచనున్నది. అయితే, కరోనా, తరచూ కారణాలతో రెండు, మూడేళ్లుగా సిక్కావరాల రద్దుల మినిలతంగా పెరిగిన నేపథ్యంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం ఇబ్బందిగా మారింది. దీంతో సర్కారు మెస్‌ఛార్జీల పెం చేందుకు నిర్ణయించింది. ప్రసుత మనం ప్రకారం రోజు రెండు పూటల భోజనం, ఉదయం టిఫిన్, సాయంత్రం స్నాక్స్, వారానికోసారి మాంసాహార భోజనాన్ని అందించాల్సి ఉంటుంది. అయితే, అనేకచోట్ల గుత్తేదారులు మెనూ ప్రకారం భోజనం సరఫరా చేయడం లేదు. దీన్ను వా, ర్థం, న్న చేసిన పిర్యాదు మేరకు మెంబర్ న్యందిని ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఛార్జీలు పెంచతున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. త్వరలోనే రాష్ట్ర స్థాయిలో సంక్షేమ హాస్టళ్ల అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, మెస్‌ఛార్జీల పెంపు ప్రకటన చేయనున్నట్లు సమాచారం. మెస్‌ఛార్జీలు పెంచితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన దే స్కాలర్లకు ఉపకార వేతనాలు కూడా పెరుగుతాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

తెలంగాణలో పడగండ్ల వర్షం

హైదరాబాద్, మార్చి 16 (యుదార్థవాది) తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గురువారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షాలు కురవడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. సంగారెడ్డి, వికారాబాద్, ములుగు జిల్లాలలో పడగండ్లతో కూడిన వర్షం పడింది. వికారాబాద్‌లో భారీ మర్రిచెట్లు, ములుగు జిల్లా గోవిందరావుపేటలో పడగండ్ల వాన దీక్షత్వం స్పష్టించింది. భారీ వర్షం తోడు పడగండ్ల కూడా పడటంతో రోడ్లన్నీ మంచులా పరచుకు న్నాయి. పడగండ్ల ప్రభావికి ఆయా జిల్లాల్లో మామిడి, వరి పంటలకు నష్టం వాటిల్లింది. హైదరాబాద్‌లో కూడా పలుచోట్ల తడుపు గాలులతో కూడిన వర్షం కురిసింది. బంజరో హిల్స్, మలక్ పేట, ముషీరాబాద్, గాంధీ ఆసుపత్రి, రాంనగర్ తదితర ప్రాంతాల్లో రాత్రి వరకు వర్షం కురిసింది. వర్షం కురుస్తుండగా చాలా ప్రాంతాల్లో వేసుకూత్వత్తమై చికిత్స అల్లకురింది. దీంతో వాహనదారులు ఈ వాహనాల లైట్లు వేసుకొని ప్రయాణించాల్సి వచ్చింది .

స్వప్నలోక్ కాంప్లెక్స్ లో

భారీ అగ్నిప్రమాదం

హైదరాబాద్, మార్చి 16 (యుదార్థవాది) సికింద్రాబాద్ లోని స్వప్నలోక్ కాంప్లెక్స్ లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మూడో అంతస్తులో భారీగా మంటలు ఎగిసిపడుతుండటంతో భయానక వాతావరణం ఏర్పడింది. ప్రమాదపు సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక దళం అక్కడికి చేరుకుంది. కాగా, మూడో అంతస్తులో కొందరు చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. చిక్కుకుపోయిన వారు ఏంటి అయ్యుంటారని భావిస్తున్నారు. అయ, జీవితాల్ని బుందిస్తియల్ ఏరియాలోనూ అగ్నిప్రమాదం జరిగింది. కోపల్లే పాత్రా ఇండస్ట్రీ వర్ల సాల్లెల్ ప్రమ్యులు గాల్లోకి ఎగురుతూ పెద్ద శబ్దంతో పేలుతుండటంతో పరిసరాల్లోని ప్రజలు భయాం దోళనలకు గురయ్యారు. సమీపంలోని జనప్రియ, మెట్రో ఆల్ట్రా మోల్ట్ వాసులు హుటలితోయ్యారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ ప్రభంజనం

స్థానిక సంస్థల కోటాలో నాలుగు సీట్లు గెలుపు

అమరావతి,మార్చి16 (యుదార్థవాది) ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ ప్రభంజనం సృష్టించింది. నాలుగు స్థానాకు ఎన్నికలు జరగ్గా..నాల్గింటిలోనూ వైసీపీమే విజయం సాధించింది. పిశ్చిమ గోదావరి స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థుల విజయం సాధించారు. కడప శ్రీనివాస్, పంచాల రవీంద్రనాథ్ గెలుపొందారు. కడప శ్రీనివాస్ కు 481 ఓట్లు రాగా..పంచాల రవీంద్రనాథ్ కు 460 ఓట్లు దక్కాయి. అయిన కర్నూల్ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ వైసీపీ అభ్యర్థే విజయం సాధించారు. డాక్టర్ మధుసూదన్ రావు గెలుపొందారు. శ్రీకాకుళం స్థానిక సంస్థల కౌంటింగ్‌లో వైసీపీ అభ్యర్థి రవి రామారావు విజయం సాధించారు. మొత్తం ఓట్లలో వైసీపీ అభ్యర్థికి 632 ఓట్లు పోలయ్యాయి. పోటీలో ఉన్న స్వతంత్ర అభ్యర్థికి 108 ఓట్లు రాగా.. చెల్లని ఓట్లు 12 వచ్చాయి. ఏపీలో మొత్తం 9 స్థానాలు 139 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. పట్టభద్రుల నియోజకవర్గ స్థానాలు పెద్ద సంఖ్యలో అభ్యర్థులు పోటీ చేస్తారు. మూడు గ్రాడుయేట్, రెండు ఉపాధ్యాయ, నాలుగు స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఎన్నికలు జరిగాయి. బ్యాలెట్ విధానంలో జరిగిన ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది.

మహబూబాబాద్, మార్చి,16 (యుదార్థవాది)

కలెక్టర్ క్యాంపు కార్యాలయం నిర్మాణ పనులు నాణ్యత తో చేపట్టి వేగవంతం గా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.గురువారం ఐ.డి.ఓ.సి. ప్రాంగణంలో నెనుక నిర్మిస్తున్న కలెక్టర్ క్యాంప్ కార్యాలయ నిర్మాణ పనులను కలెక్టర్ ఆర్.అండ్ బి అధికారులు తో కలిసి పర్య వేక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎనిమిది కోట్లతో చేపట్టిన కలెక్టర్ క్యాంప్ కార్యా లయం కోసాటు అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయాలు త్వరితగతిన పూర్తి చేయాలని నిర్మాణ పను లను వేగవంతం చేయాలని నాణ్యతతో చేపట్టాలని అధికారు లను ఆదేశించారు.కలెక్టర్ వెంట రోప్స్ భవనాల అధికారులు తానేశ్వర్ డీఇ రాజేందర్ తదితరులు ఉన్నారు.

ఇంటర్ పరీక్షల కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

మహబూబాబాద్ మార్చి 16 (యుదార్థవాది)

జిల్లా కేంద్రంలోని కృష్ణానగర్ లో ఉన్న ఎస్వీ జూనియర్ కళాశాల, వానవి డిగ్రీ కాలేజ్ లలో నిర్వహిస్తున్న ఇంటర్ ద్వితీయ వార్షిక పరీక్షలను జిల్లా కలెక్టర్ శశాంక గురువారం సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష హాల్ కేంద్రాన్ని పరిశీలించి పరీక్షల నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ వివరిస్తూ పరీక్షలు నిర్వహణ సజావుగా జరుగుతుందని ఇబ్బందులు లేవన్నారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కన్స్యూమర్ రైట్స్ అవార్డు అందుకున్న ప్రశాంతి

హైదరాబాద్, మార్చి 16 (యుదార్థవాది)

వినియోగదారుల హక్కుల సేవా పురస్కారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్ , మాక్స్ ముల్లర్ మార్గ్, లోధి రోడ్ లో జరిగిన వేడుకలో హైదరాబాద్ నుండి ప్రశాంతి ఎన్ ఎస్ ఎంఏకుమూరు, గత కొన్ని సంవత్సరాలుగా వినియోగదారుల సమస్యలు పరిష్కారం చేసేందుకు, తన సంస్థ ద్వారా విశేష కృషి చేసిన ప్రశాంతి, గురువారం నేషనల్ కన్స్యూమర్ రైట్ కమీషన్ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జరిపిన వినియోగదారుల సేవా పలు సంస్థల ఎంపిక పోటీలో అర్హత సాధించి బెస్ట్ పెర్ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ 2023 అవార్డును ప్రశాంతి ఎన్ ఎస్ ఆర్ సి ఫౌండర్ ట్రెస్టీ,సిఇఓ నాగేశ్వర రావు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గౌరవ అతిథి ప్రసన్న కుమార్ పట్సన్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గుండు సుదర్శన్, వంగపురపు రవికుమార్, సైకాలజిస్ట్ మోటివేటర్. రాజ్ కుమార్ ధారు, దీపా అంటిల్,నికిద బాస్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగు పాటుకు ఎద్దు మృతి

కారేపల్లి, మార్చి 16 (యుదార్థవాది)

కారేపల్లి మండల పరిధిలోని సూర్యతండా గ్రామానికి చెందిన ధరావత్ రవి అనే రైతు ఎద్దు గురువారం మండలంలో కురిసిన అకాల వర్షంలో పిడుగుపడి మృతిచెందింది. చనిపోయిన ఎద్దు విలువ 30 వేల రూపాయలు ఉంటుందని, పని చేసే ఎద్దు చనిపోవడం తనకు తీరని లోటని రవి ఆవేదన వ్యక్తం చేశాడు. విషయం తెలుసుకున్న వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దతోడైన ఉమాశంకర్ రైతును ఫోన్లో పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జర్పుల శాంతి హచ్చు, నాయకులు బాణోత్ రాందాస్ నాయక్, సొసైటీ డైరెక్టర్లు డేగల ఉపేందర్ యాదవ్, మర్రుకట్ల రోశయ్య, స్థానిక నాయకులు అంగోత్ రవి (కారూర్),నుకేష్ తదితరులు పాల్గొన్నారు.

నఖిలీ విత్తనాలు అమ్మితే పీడి యాక్ట్

-జిల్లా ఎస్ పి కె.నర్సింహ

మహబూబ్ నగర్ మార్చ్16 (యుదార్థవాది)

గురువారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో పోలీసు, రెవిన్యూ అగ్రికల్చర్ అధికారులతో జిల్లా ఎస్పీ కే.నరసింహా నకిలీ విత్తనాల నియంత్రణ నమన్వయ సమావేశం ఏర్పాటు చేసినారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే వ్యవసాయ సాగులో జిల్లాలోని రైతులకు నఖిలీ విత్తనాలతో పంట నష్టం జరగకుండా ఉండేందుకు మరియు నఖిలీ విత్తనాల సరఫరా అరికట్టేందుకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. అందుకోసం పోలీసు, వ్యవసాయ సిబ్బందితో టాస్క్ఫోర్స్ ను నియమించి నకిలీ విత్తనాలు తయారీదారులపైనా, నిల్వ ఉంచే వారిపై విక్రయించే షాపులపై రవాణా చేసే వారిపై తనిఖీలు చేసి నకిలీ విత్తనాలు ఉన్నట్లు గుర్తిస్తే వారిపై చట్టబద్ధమైన కేసులు పెట్టి మరోసారి నఖిలీ విత్తనాలు తయారీ, నిల్వ, రవాణా విక్రయించకుండా పి. డీ యాక్ట్ లాంటి కేసులు పెడతామన్నారు. పోలీసులు అగ్రికల్చర్ అధికారులు రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించి నాణ్యమైన విత్తనాలను మాత్రమే కొనాలని తెలియవరచాలని నకిలీ విత్తనాల వల్ల వచ్చే నష్టం గురించి వివరించాలని, కొనే ప్రతి విత్తనాలకు రసీదు తీసుకొని భద్రపరచుకోవాలని అన్నారు. ఒకవేళ విత్తనాలు మొలకెత్తక పోయినా, పంట దిగుబడి రాకపోయినా నష్టపరిహారం తీసుకోవడానికి రసీదు అవసరమని చెప్పాలన్నారు. నఖిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు ప్రజలకి తెలిస్తే వ్యవసాయ లేక పోలీసు శాఖల 100 కాల్ చేసి అధికారులకి సమాచారమివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. అనిల్, జెడి అగ్రికల్చర్ వెంకటేష్, అడిషనల్ ఎస్పీ రాములు , డి.ఎస్.పిలు మహేష్, రమణా రెడ్డి పోలీస్ అధికారులు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

వెలుగు దిన పత్రికపై ఆంక్షలు ఎత్తివేయాలి

ఇల్లందు మార్చి,16 (యుదార్థవాది)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెలుగు దినపత్రిక, వీ6 ఛానెల్స్ పై బీఆర్ఎస్ ప్రభుత్వం విధించిన ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని కోరుతూ ఇల్లందులో జర్నలిస్టులు నిరసన తెలుపుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.తమేరకు వివిధ దినపత్రికల విలేకరులు మమ్మంనరేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన వినతి పత్రం అందజేయడం జరిగింది.అనంతరం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.జర్నలిస్టుల బక్కత పర్తిలాల కలానికి సంకెళ్లు ప్రజాస్వామ్యానికి గొర్రలిపెట్టె, తక్షణమే వీఆర్ఎస్ తన ఆంక్షలు ఎత్తివేయాలంటూ నినాదాలు చేశారు.తెలంగాణ ఉద్యమానికి దిక్కాచిగా నిలిచిన వి6 ఛానల్ ఆ రోజున ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొందని గుర్తు చేసుకున్నారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులపై బీఆర్ఎస్ సర్కార ఉక్కుపాదం మోపాలని చూడటం హేయమైన చర్యగా పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న పత్రికలు,ఛానెళ్లపై పగ కట్టడం తగదని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో రవీందర్ యాదవ్, కాపు సురేష్ బాబు తో పాటు జర్నలిస్టులు శోభన్ బాబు,మదాసు నర్సి,క్రాపడ్ రెడ్డి,నంపత్,బత్తుల రాధాకృష్ణ,చందు, నాగేశ్వరరావు,వీరమోహన్, పలు రాజకీయ పార్టీల నేతలు నబి,శంకర్,పులి సైదులు బంధం నాగయ్య, గోపి,మాధవ్,నాగరాజు పాల్గొని సంఘీభావం తెలిపారు.అభ్రపాస్మామిక చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని సూచించారు.ప్రభుత్వం చేపట్టే ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పార్టరులు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించి తగిన రీతిలో పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే గాదరి దిష్టిబొమ్మ దహనం

అడ్డగూడూరు మార్చ్ 16 (యుదార్థవాది)

అడ్డగూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వడ్డపల్లి రవి మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ వెంటనే భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ, అలాగే 2023లో తుంగతుర్తి లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తదని ధీమా వ్యక్తం చేశారు.అలాగే అడ్డగూడూరు మండల కేంద్రంలో దిష్టిబొమ్మ దగ్గర వేసి ఎమ్మెల్యే గాదరి కిషోర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ శ్రేణులు.అనంతరం అనుమతి లేకుండా నిరసన కార్యక్రమం చేపట్టారని పరివారు కాంగ్రెస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు పట్టణ అధ్యక్షులు సోమిరెడ్డి ,మాదారం ఎంపిటీసి సోములు జన్నారం , రామరం సర్పంచ్ నిమ్మగోటి జోజి ,చిత్తలూరు సోనున్న, రమేష్, రవీందర్ ,ఉకోక్, రవి బిక్షపతి, భీష్మ రెడ్డి ,సోములు రవి, శ్రీనివాస్, తదితరులు సోనున్న, రమేష్, రవీందర్ ,ఉకోక్, రవి బిక్షపతి, భీష్మ రెడ్డి ,సోములు రవి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన మంత్రి, ఎమ్మెల్యే భేటీ

ఉప్పల్, మార్చి 16 (యుదార్థవాది)

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల ఎన్నికల ప్రక్రియ పూర్తి పూర్తిచేసుకుని రిటర్నింగ్ అధికారి నుంచి ఎన్నికైన ముగ్గురు బీ ఆర్ ఎస్ ఎమ్మెల్సీలు ఎన్నికైన ధ్రువపత్రాలు తీసుకున్నారు.ఎమ్మెల్యే కోటా ల్ కె.నవీన్ కుమార్, దేశపతి శ్రీనివాస్, చల్లా వెంకట్రామిరెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నిక ధ్రువీకరణ పత్రం స్వీకరణ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాల్గొని మాతన మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ప్రగతి భవన్ వెళ్లి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుని మర్యాదపూర్వకంగా కలిసి కేసీఆర్ గారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమానికి కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి , ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, మేడ్చల్ మల్కాజ్గిరి లోక్సభ ఇన్చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి,పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తదితరులు. పాల్గొన్నారు.

తారమతిపేటలో ప్రగతి నివేదన సభ

-రూ.15.17కోట్లతో అభివృద్ధి పనులు, -ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్ మార్చ్ 16 (యుదార్థవాది)

అబ్దుల్లాపూర్ మెట్ మండలం తారమాతిపేట గ్రామంలో సంక్షేమ, అభివృద్ధి పనులకు సుమారు రూ.15.17కోట్లు ఖర్చు చేయనున్నట్లు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ తెలిపారు.బిఆరెస్ పార్టీ యువనాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి చేపట్టిన ప్రగతి నివేదన యాత్ర 53వ రోజు అబ్దుల్లాపూర్ మెట్ మండలం తారమాతిపేట గ్రామానికి చేరుకుంది.అందులో భాగంగా గ్రామ చౌరస్తాలో నిర్వహించిన బహిరంగ సభకు బీఆరెస్ రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ప్రగతి నివేదన యాత్ర ద్వారా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో గడప గడపకు తిరుగుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ ఈ రోజు తారమాతిపేట గ్రామానికి రావడం జరిగిందని అన్నారు.దాన్లక్రా భవనం కోసం రూ.10లక్షల మంజూరు, యువత క్రికెట్, కబ్బాడీ ఆడుకోవడానికి రి ఎకరాలు స్థలం కేటాయించినట్లు తెలిపారు.తారమాతిపేటలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, మిషన్ భగీరథ తాగునీటి పైప్ లైన్,మన ఊరు మన బడి, మిషన్ భగీరథ ద్వారా వెరువుల మరమత్తు, పూడికతీత ఇలా అన్ని అభివృద్ధి కార్యక్రమాల కోసం సుమారు రూ.7.67కోట్లు ఖర్చు చేస్తుందని అన్నారు.ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాను కాబట్టే మీమందుకు వచ్చి మాట్లాడుతున్నానని అన్నారు. ప్రశాంత్ రెడ్డి(బంటి) మాట్లాడుతూ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి నాకు ఒకటే విషయం చెప్పారు. గత మూడు ఎన్నికలలో ప్రజలు మనకు ఓట్లు వేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదిస్తున్నారు. కాబట్టి ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నాయో తెలుసుకుని నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని అన్నారు. అందులో భాగంగానే ఈరోజు మీ గ్రామానికి వచ్చానని జెసింత్ నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ మీ సమస్యలు తెలుసుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆరెస్ రాష్ట్ర నాయకులు కొమ్మ మల్లేష్ , ప్రైజు సమన్వయ సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి ,నూజా చక్రవర్తి గౌడ్, కో ఆప్షన్ సభ్యులు అక్బర్ బాష , గ్రామ శాఖ అధ్యక్షుడు బుచ్చిబాబు, ఎంపీటీసీ వెంకటేష్ , ఉప సర్పంచ్ నరసింహా, వార్డు సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

కీసర, మార్చి16 (యుదార్థవాది)

దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీ నివాసి మల్లేష్ కు అనారోగ్యం వలన ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకోగా ఈ విషయం తెలుసుకున్న దమ్మాయిగూడ రెండవ వార్డ్ కౌన్సిలర్ నాగయపల్లి సుజాత శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి ఆదేశానుసారం సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేయగా లబ్ధిదారునికి రూ.35,500/- ల చెక్కు మంజూరు కావడం జరిగింది. ఈ చెక్కును కౌన్సిలర్ నాగయపల్లి సుజాత శ్రీనివాస్ చేతుల మీదుగా లబ్ధిదారునికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి నాగయపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్ ఏసిపి కరుణాకర్ రావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన తడగొండ దామోదర్ (35) కరీంనగర్ జిల్లా కేంద్రంలో కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. అతని భార్యతో గొడవ పడడం వల్ల అతని భార్య విడిచిపెట్టినప్పటి నుండి జల్సాలకు అలవాటు పడి జులాయి గా మారి తిరుగుతున్నాడు.

కాగా అతని బంధువు, వరుసకు అత్తమ్మ అయినా దేశ రాజు పల్లి గ్రామానికి చెందిన మామిడిపల్లి అనిత (50) ఇంటికి పలుమార్లు వెళ్లి 30 వేల రూపాయలు అవసరం ఉన్నాయని అడగగా ఆమె ఈనెల 13న రమ్మని చెప్పింది. ఈనెల 13న ఉదయం 10 గంటలకు దామోదర్ అతని స్నేహితుని మోటార్ సైకిల్ (ఏపీ 15 ఏజీ 8253) ను అడిగి సుభాష్ నగర్ లోని తన స్నేహితుడైన శివ వద్దకు వెళ్లి అత్తమ్మ డబ్బులు ఇస్తా రమ్మన్నది వెళ్లామని, ఇవ్వకుంటే ఆమెను చంపి అయినా మెడలో ఉన్న బంగారం ఎత్తుకెళ్లి డబ్బులు తీసుకుందామని పథకం ప్రకారం ఇద్దరు కలిసి బండిపై దేశ రాజు పల్లి లో ఉంటున్న దామోదర్ అత్తమ్మ ఇంటికి వెళ్లగా ఆమె ఇంట్లో ఒక్కతే ఉన్నది. ఆమెను డబ్బులు అడగగా అందుకు నా దగ్గర డబ్బులు లేవని ఆమె తెలుపగా దామోదర్, శివలు ముందుగా అనుకున్న పథకం ప్రకారం ఆమెను చంపాలని సైగలు చేసుకొని ఇంటి లోపలికి తీసుకెళ్లి బెడ్ పై వేసి దామోదర్ చేతులతో గొంతు పిసకగా, శివ ఆమె కాలు చేతులు పట్టుకున్నాడు. ఆమె కొట్టుకుంటుండగా చున్నీతో ఆమె మెడ చుట్టూ చుట్టూ చెరువైపులాగి చంపారు. ఆమె చనిపోయిన అనంతరం ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడు, చెవి కమ్మలతో పాటు టీవీ పక్కన ఒక చిన్న

పేర్పులోని వెండి పట్టీలు, నల్లపూసల గొలుసు లు తీసుకొని ఇంకా ఏమైనా ఉన్నాయా వెతుకుచుండగా, ఎవరో వస్తున్నట్లు అలికిడి వినిపించేసరికి ఇంట్లో నుండి బయటకు వచ్చి ఇంటి ముందు తలుపులు గడియ పెట్టి అక్కడినుండి అదే బండిపై కరీంనగర్ కు వచ్చి కిసాన్ నగర్ లోని వారి రూమ్ కి వెళ్లారు. దొంగిలించిన పుస్తెలను దామోదర్‌కు తెలిసిన వ్యక్తి వద్ద 20 వేల రూపాయలకు తాకట్టు పెట్టి చెరో 10వేలు తీసుకున్నారు. మిగతా బంగారం చెవికమ్మ శివ తీసుకున్నాడు. తర్వాత నగునూరు వెళ్లి ప్రతిమ హాస్పిటల్ దగ్గర గల వైన్ షాప్ వద్ద మందు తాగి అక్కడ నుండి ముక్తంపూర్ వెళ్లి ఇద్దరూ కలిసి ఉంటే పోలీసులు పట్టుకుంటారని శివను అక్కడే వదిలేసి గురువారం దామోదర్ తిరుమలాపూర్ గ్రామానికి వెళ్లామని బండిపై వస్తుండగా గోపాల్ రావు పేట గ్రామంలో పోలీసులు పట్టుకొని అడగగా నేరం ఒప్పుకున్నాడు. రెండవ నిందితుడైన దుర్షెడ్ కు చెందిన జంబోజి శివ పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. పట్టుకున్న నిందితుడితో పాటు అతని నుండి రెండు తులాల పుస్తెలతాడు, ఒక జత వెండి పట్టీలు, రోల్డ్ గోల్డ్ నల్లపూసల గొలుసు, నిందితులు ఉపయోగించిన మోటార్ సైకిల్ ను విలేకరుల సమావేశంలో హాజరు పరిచారు.

హత్య జరిగిన వెంటనే చాకచక్యంగా వ్యవహరించి 24 గంటల్లోనే కేసు దర్యాప్తు చేసి నిందితుని పట్టుకున్న చొప్పదండి సిఐ రవీందర్, రామడుగు గంగాధర ఎస్సైలు కే. అంజయ్య, కే. రాజు, హెడ్ కానిస్టేబుల్ లు రమేష్ బాబు, బలరాం, రాజయ్య, జీవన్ రెడ్డి, కానిస్టేబుల్ వెంకటయ్య లను కరీంనగర్ రూరల్ ఏసిపి కరుణాకర్ రావు ప్రత్యేకంగా అభినందించారు.

ధర్మారం మార్చి16 (యదార్థవాది)

మండల కేంద్రములోని నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మేదారం గ్రామానికి చెందిన శ్రీషాన్ తేజ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా నిమ్స్ ఆసుపత్రి నుండి రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్వోసీ మంజూరు అయ్యింది. ఈ మేరకు గురువారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా శ్రీషాన్ తేజ కుటుంబ సభ్యులకు ఎల్ఓసి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీషాన్ తేజ కుటుంబ సభ్యులు మంత్రి కొప్పుల ఈశ్వర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

క్షేత్ర స్థాయిలో టీడీపీని బలోపేతం చేయాలి

-సమీక్ష సమావేశంలో నన్నూరి నర్సిరెడ్డి

కరీంనగర్, మార్చి16 (యదార్థవాది)

తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు నన్నూరి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంపై గురువారం పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు, ముఖ్య నాయకులతో నర్సిరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసేందుకు అధిష్ఠానం చేపట్టిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమాన్ని ఇంటింటికి తీసుకువెళ్లి ప్రజలను జాగృతపర్చాలన్నారు. అంతే కాకుండా పార్టీ సభ్యత్వ నమోదును ముమ్మరం చేయాలని, నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించేలా సభ్యత్వాలు నమోదు చేయించాలని ఆయన కోరారు. పార్టీ కార్యకర్తల్లో కొంత స్తబ్ధత నెలకొని ఉందని, అలాంటి వారిని గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. పాత వారిని కలుపుకుంటూనే కొత్త వారిని పార్టీలో చేర్చుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని నర్సిరెడ్డి కోరారు. పార్టీ కార్యకర్తలు, నాయకుల మధ్య దూరం పెరగకుండా వారిని సమన్వయ పర్చేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకు పార్లమెంట్ కమిటీతోపాటు మండల కమిటీలను ప్రకటించే విషయాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకు వెళతానన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ పార్లమెంట్ కమిటీ పరిశీలకుడు వంచ శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కల్యాడపు ఆగయ్య, మానకొండూర్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఎడ్ల వెంకటయ్య, చొప్పదండి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ జంగం అంజయ్య, వేములవాడ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రాంబాబు గౌడ్, హుస్నాబాద్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ బత్తిని శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు దామెర సత్యం, పర్లపల్లి రవీందర్,ఎర్రవెల్లి రవీందర్, సాయిల్ల రాజమల్లయ్య, పార్లమెంట్ నాయకులు సందబోయిన రాజేశం, లొంక భాస్కరశర్మ, దాసరి రామకృష్ణారెడ్డి, ఎనిమిల్ల కిషన్, తాటికొండ శేఖర్, ఎర్రవెల్లి వినీత్, గంగాధర కనుకయ్య, పిట్టల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వంత స్థలంలోని గుడిని తొలగించాను

-మరోచోట స్వంత ఖర్చులతో గుడిని నిర్మిస్తున్నాను

-వైఎస్ఆర్సిపి నాయకులు చిట్టి మాని సత్యనారాయణ

కాకినాడ మార్చి 16 (యదార్థవాది)

జగ్గంపేటలో నా సొంత స్థలంలో నిర్మించుకున్న గుడిని తొలగించుకున్నాను స్థానిక గోపాల్ నగర్ లో ఉన్న నా స్వగృహం వద్ద సిద్ధాంతాలు చెప్పిన ప్రకారం వినాయకుని గుడి నిర్మించాలని చెప్పడంతో నా సొంత స్థలంలో వినాయకుడి గుడి నిర్మాణం చేపట్టానని వైఎస్ఆర్సిపి నాయకులు చిట్టి మాని సత్యనారాయణ తెలిపారు గురువారం స్థానిక వైయస్సార్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో నాయకత్వం వహించి అప్పుల పాలయ్యానన్నారు. జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా ఆధ్వర్యంలో వైయస్ఆర్సీపీ పార్టీలో చేరి నన్ను నా కుటుంబం వీధిన పడిపోయిన నాకు నా కుటుంబాకి ధైర్యం చెప్పి నేనున్నానంటూ భరోసా కల్పించిన ఘనత బండారు రాజాకే దక్కుతుందన్నారు. నా సొంత స్థలంలో కట్టుకున్న గుడిని నేను తీసివేయడంతో దాన్ని టిడిపి నాయకులు రాజకీయం చేసి నాపై బురద జల్లటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా టిడిపి నాయకులు వాస్తవాలు గ్రహించుకొని మాట్లాడాలని హితబోధ చేశారు. జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా మాట్లాడుతూ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఆధ్వర్యంలో కార్యకర్తకు అండగా నిలబడి మనస్తత్వం చంటిబాబుకు ఉందన్నారు. టిడిపి నాయకులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని లేనిపక్షంలో ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్తారని రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు దందాలో రియల్ ఎస్టేట్లో కబ్జాలో టిడిపి నాయకులు చెల్లిందని వైసిపి నాయకులు మాత్రం ప్రజా జీవితంలో ప్రజలకు సేవలు అందిస్తున్నారని రాజా అన్నారు. నా వెంట ఉన్న కార్యకర్తలపై అవాకులు చవాకులు పేలితే మర్యాదగా ఉండదని టిడిపి నాయకులకు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బేడ బుడగ జంగాలకు... కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

తొర్రూర్ మార్చి 16 (యదార్థవాది)

తొర్రూర్ లో నేషనల్ బేడ బుడగ జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షుడు పస్తం సైదులు నేతృత్వంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతి హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కులాభివృద్ధి కోసం ఉద్యమంచే పాత్రలో యువత కీలకమని కులం కోసం చేసే పోరాటంలో యువత ముందుండి నడిపించాలని మనకు మనమే నాయకులగా ఎదగాలని కొనియాడారు. బేడ బుడగ జంగాల కులాల నాయకులకు వచ్చే సాధారణ ఎన్నికల్లో 20 నియోజకవర్గానికి ఒక ఎమ్మెల్యే చొప్పున ఐదు నుంచి ఆరుగురికి ఎమ్మెల్యే టికెట్లు ఇస్తే మా జాతి కూడా అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ ఉపకులాల్లో ఉన్నటువంటి బేడ బుడగ జంగం కులానికి ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్య పరంగా చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ప్రచార కమిటీ అధ్యక్షుడు పత్తి వెంకన్న, జనగామ జిల్లా ఇన్చార్జి నరుకుటి రాము, నేషనల్ సెక్రటరీ పత్తి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తురపాటి కోటేష్, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు పస్తం లక్ష్మణ్, జాతీయ ఉపాధ్యక్షు కిన్నెరి చిన్న గురువయ్య, జిల్లా అధ్యక్షుడు కొండపల్లి శీను, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సూటి రామరాజు, మహారాష్ట్ర తానే జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు తురపాటి శివగోపాల్, యూత్ జిల్లా అధ్యక్షుడు అల్లం చంద్రశేఖర్, పూణే జిల్లా ఇన్చార్జి పేర్ల ఆంజనేయులు, అబ్బ సామి, రామ నరసయ్య, వెంకటరెడ్డి, కనుకూరి వెంకన్న, జీవ సమ్మయ్య, మద్దయ్య, సాంబ తదితరులు పాల్గొన్నారు.

సఖీ ఆధ్వర్యంలో...

విద్యార్థులకు అవగాహన సదస్సు

బోయినిపల్లి,మార్చి16 (యదార్థవాది)

రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలోని వెంకట్రావుపల్లి, కొదురుపాక,నర్సింగాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలల్లో సఖీ కేంద్రం అధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ మూడు కార్యక్రమాలకు గాను విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు 251 మంది పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో పరిచయం, సఖీసేవలు, జెండర్ వివక్షత, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, ప్రేమ, ఆకర్షణ గల తేడాలు,పొక్సో ఆక్ట్,టోల్ ఫ్రీ నెంబర్లు,మొబైల్ వాడటం ద్వారా నష్టాలు, ఫోటోలు ఇమేజెస్ షేర్ చేయడం ద్వారా జరిగే సైబర్ క్రైమ్స్ గురించి తెలుపుతూ ప్రతి ఒక్కరూ ఒక బై స్టాండర్ గా ఉండాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, సఖి సెంటర్ కౌన్సిలర్ కళావతి, పారామెడికల్ ప్రవళిక, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

రాజమల్లును పరామర్శించిన నేతలు

ముస్తాబాద్, మార్చి 16 (యదార్థవాది)

రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మేట రాజమల్లు తండ్రి కొమ్మెట నర్సయ్య అనారోగ్యంతో వారం రోజుల క్రితం మరణించడం జరిగింది.ఈ రోజు జడ్పీటిసి గుండం నర్సయ్య,సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి,మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు కిషన్ రావు,మాజీ జడ్పీటీసీ మెరుగు యాదగిరి గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, రామ్ లక్ష్మణపల్లి సర్పంచ్ ధమ్మ రవిందర్ రెడ్డి,ప్యాక్స్ డైరెక్టర్ కట్ట బాపురావు,వైస్ చైర్మన్ రాజేశంగౌడ్,బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,యాది మల్లేష్, శ్రీనివాస్ రావు,విలేకరి ధర్మపురి,కృష్ణ,లక్ష్మణ్,సత్యం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని రాజమల్లును పరామర్శించారు.

పేదలపై భారం మోపిన బడ్జెట్

- ఆర్ పి ఐ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు నాగేశ్వరరావు

జగ్గంపేట మార్చి 16 (యదార్థవాది)

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టడం ఎవరికి లాభం చేకూరుస్తుందని పేద ప్రజలకు అందని ద్రాక్షగా ఉందని రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు జుత్తుక నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ రాష్ట్రబడ్జెట్ రైతులకు ఏమాత్రం ఉపయోగకరంగా లేదని ఈ రాష్ట్రం ఇంకా అప్పులతో పెరిగిపోయే విధంగా ఉందని ఈ రాష్ట్రం ఎటువైపు పోతుందో అర్థం కాని పరిస్థితుల్లో ఉందని పూర్తయిన ప్రాజెక్టులకు మళ్ళీ బడ్జెట్లు కేటాయించడం ఏంటని ఇది విద్యూరంగా ఉందని ఆయన అన్నారు. నిరుద్యోగులకు ప్రతి ఏటా ఉద్యోగాలు ఇప్పిస్తానని ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. ఇలాంటి బడ్జెట్ లు ప్రవేశ పెట్టడం వలన ప్రజలకు మేలు జరగకపోగా ప్రతి ఒక్కరి పై అప్పులు భారం పడుతుందని ఆయన మండిపడ్డారు.

శనివారం శ్రవణానక్షత్ర యుక్త పుష్కర లగ్నమందు ఉదయం 8.15 గంటలకు పూజ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, ఆర్యవైశ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని, ఇది ఎన్నో జన్మల పుణ్యమని, అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని పిలుపునిచ్చారు. అమ్మవారి దేవాలయ నిర్మాణం తెలంగాణలో పేరు ప్రఖ్యాతులు గల స్థపతి బి వెంకట్ రెడ్డి చే నిర్మిస్తున్నట్లుగా తెలిపారు.

అంబేద్కర్ వారసుడు కాన్షీరాం

-బీఎస్పీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ గుడ్ల శ్రీనివాస్

బాలాపూర్, మార్చ్ 16, (యదార్థవాది)

మాన్యవర్ కాన్షీరాం మనదేశంలో పుట్టడం మనకు గర్వకారణమని, అంబేద్కర్ వారసత్వాన్ని కొనసాగించిన నిజమైన నాయకుడని బీఎస్పీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ గుడ్ల శ్రీనివాస్ మహారాజ్ అన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల గూడ ప్రగతి నగర్ లో బాలాపూర్ మండల బీఎస్పీ అధ్యక్షులు దాసరి కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన కాన్షీరాం 89వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులను ఏకీకృతం చేసి రాజ్యాధికారం రుచి చూపించిన మహోన్నతుడు మాన్యశ్రీ కాన్షీరాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భాగ్యరాజ్ , అసెంబ్లీ మహిళా కన్వీనర్ ఇందుమతి, సోషల్ మీడియా ఇంచార్జ్ కృష్ణ, మీర్పేట్ నాయకులు అంజన్ కుమార్, సెక్టార్ అధ్యక్షుడు జ్ఞనేశ్వర్, శ్రీను, నాయకులు విజయ్ , లక్ష్మణ్ , యల్లయ్య, మహిళలు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

-కార్పొరేటర్ బైగళ్ల బాలమణి

బాలాపూర్, మార్చ్16, (యదార్థవాది) :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమంలో 19వ డివిజన్ ఈస్ట్ గాయత్రి నగర్ లో కాలనీ సంక్షేమ భవన్ లో స్థానిక కార్పొరేటర్ బైగళ్ల బాలమణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు రోజులు జరిగే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని, ఆధార్ కార్డ్, మొబైల్ నంబర్ ఇచ్చి తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

కంటి వెలుగు శిబిరాల్లో అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్ళ జోళ్ళు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ గాయత్రి నగర్ కాలనీ అధ్యక్షులు కొత్త వెంకటయ్య, శ్రీ రామ్ నాయక్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి

-సీఐ వెంకటరత్నం వెల్లడి

దోర్నకల్ మార్చి 16, (యదార్థవాది)

ఆటో ప్రమాదంలో ఒకరు చెరువులో పడి మరొకరు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. సీఐ వెంకట రత్నం తెలిపిన వివరాల ప్రకారం ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన కర్ని బాబు (56) ఉయ్యాలవాడ నుండి దోర్నకల్ ఈనెల 10వ తారీఖున ఆటోలో వస్తుండగా ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా చికిత్స పొందుతూ గురువారం బాబు మృతి చెందాడు, మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే మండలంలోని మన్నెగూడెం గ్రామానికి బతుకుదెరువు కోసం వచ్చిన మురళి (42) అనే వ్యక్తి చెరువులో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకటరత్నం తెలిపారు.మృతులకు భార్యలు,పిల్లలు ఉన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన అభివృద్ధి లో దూసుక పోతున్నామని ఉత్తర ప్రగల్భాలు పలికే మున్సిపల్ పాలకులకు బిజెపి జిల్లా నాయకులు శివరాజ్ పాటిల్ సవాల్ విసిరారు. గురువారం తన నివాసంలో సినిమా హీరో కార్తిక్ తో విలేకరుల సమావేశంలో నిర్వహించారు.సినిమా హీరో కార్తిక్ తో కలసి ఆత్మకూర్ లో క్రికెట్ క్రీడా పోటీలను ప్రారంభించారు.అన%శీ%తరం నియోజక వర్గంలోనీ పాస్టర్స్ కు క్రిస్మస్ పర్వదిన బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని కారణాల వల్ల క్రిస్మస్ పండుగ రోజు పండుగ బట్టలు పాస్టర్స్ పంపలేక పోయానని తెలిపారు.నియోజకవర్గంలో 20 మంది పాస్టర్స్ పంపిణీ చేశామని పేర్కొన్నారు.దయార్థ వృదయం కల్గిన వారు ఏసు ప్రభువని తెలిపారు. ఏసు బోధనలు సభ్య సమాజనికి ఎంతో తోడ్పాటును కల్గిస్తాయనీ అన్నారు.పాస్టర్స్ చేయు ప్రార్థనలు మానవ మనుగడకు దొహోదం చేస్తాయని తెలిపారు. అన్ని మతాల సారం శాంతి యుతమేనన్నారు.బిజెపి ఏ మతానికి వ్యతిరేకం కాదని అన్ని కులాలను గౌరవిస్తుందని అన్నారు. బి అర్ ఎస్ పాలనలో ప్రజలు విసిగి పోయారన్నారు.రాష్ట్ర ప్రజలు బిజెపి పాలనను కోరుతున్నారని తెలిపారు. తెలంగాణలో బి అర్ ఎస్ రాష్ట్ర ప్రభుత్వం చెప్పే అభివృద్ధి మాటలు పొంతనలేకుండ ఉన్నాయని అన్నారు. తెలంగాణ అన్నీ రంగాల్లో అభివృద్ధి ముందు వరుసలో ఉందని చెప్పిన ,ఎక్కడ కనిపించడం లేదని అన్నారు.నాడు ధనిక రాష్ట్ర%శీ% నేడు అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని అన్నారు. గడిచినా మూడేళ్లలో సదాశివపేట మున్సిపాలిటి ఏక్కడ అభివృద్ధి చెందలేదని , ఏ వార్డు సమస్యలు కొట్టు మిట్టాడుతున్నవని అన్నారు. కోట్లల్లో అభివృద్ధి పనులు చేస్తున్నారని తెలిపిన సమస్యలు అక్కడే ఉన్నవని అన్నారు. సెటిల్ మెట్లకు అడ్డాగా మున్సిపాలిటీ మారిందని అన్నారు. ఇటీవలే బిల్ కలెక్టర్ల కుంభకోణాలు బయటకి వచ్చాయన్నారు. అభివృద్ధి పై పట్టణ ప్రజలకు శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు.బి అర్ ఎస్ పార్టీ నాయకులను ప్రజలు దోషులుగా చుపనున్నారని తెలిపారు.ప్రజలు ఇచ్చిన అధికారాన్ని పాలకులు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఉన్నా లేనట్లే ననీ ప్రజల సమస్యలు అతనికి పట్టవని తెలిపారు. సంగారెడ్డి ప్రజలు అమాన పున్నంకు కనిపించే నేతల పై ఆగ్రహంగా ఉన్నారని పేర్కొన్నారు.రాష్ట్ర ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి కొబ్బరి కాయ కొట్టి సిద్దపూర్ రోర్డును నేటికీ మోక్షం లేదనీ అన్నారు.ఆరు కోట్ల రూపాయలు వ్యయంతో ఘన%శీ%ఘా ప్రారంభించిన నేటికీ శిలా ఫలకాలకే పరిమితం బయిందని అన్నారు. నేటికీ కాంట్రాక్టర్ పనులు చేపట్టక పోవడం విచారకరమని అన్నారు. పనులు చేపట్టని కాంట్రాక్టర్ తొలగించి మరో కాంట్రాక్టర్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం వచ్చిందంటే ఆ రోర్డు దారిలో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లలేనీ పరిస్థితి ఉందని అన్నారు.వైద్యం కోసం ప్రభుత్వ దవాఖానకు వెళ్ళలేక పోతున్నారని పేర్కొన్నారు.ఆ దారిలో రోగులు నిత్యం నానా రకాల అవస్థలు పడుతున్నారనీ అన్నారు.సదాశివపేట మున్సిపల్ పాలకులకు ప్రజల సమస్యలు అస్సలు పట్టడం లేదనీ అన్నారు. మూడేళ్లుగా సదాశివపేట మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆరోపించారు. ఏండ్లు గడిచినా సిద్దాపూర్ రోర్డు పనులు జరగటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.రోర్డు టెండర్లు మాత్రం మారుతున్నవని పనులు మాత్రం జరగటం లేదనీ పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ పాలనకు ఈ పనులులే నిదర్శణమన్నారు. పేటలో మాజీ ఎమ్మెల్యే 109 కోట్లతో అభివృద్ధి పనులు జరుపుతున్నామని పలు మార్లు తెలుపుతున్నారని , ఆ అభివృధి శిలాఫలకాలకే పరిమితం బయి%శీ%దని తెలిపారు. కొబ్బరికాయలు కొట్టిన పనులే అభివృద్ధి అంటున్నారని ఎద్దేవా చేశారు.

సిద్దాపూర్ రోర్డు పనుల కోసం టెండర్ పై టెండర్ వేస్తున్నారు. కానీ పనులు నత్త నడక జరగటం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి కొబ్బరి కాయ కొట్టి నెలలు గడిచిందని ఎక్కడి పని అక్కడే ఉందని అన్నారు. నిత్యం ప్రజలు అనేక అవస్థలకు గురువుతున్నా పాలకులకు తెలియడం లేదని ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రజల కోసం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఎప్పుడు సదాశివపేటకు వచ్చిన అడ్డు కుంటామని అన్నారు. ప్రజల సంక్షేమం కోరుతూ బిజెపి పోరాటం చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ ,అంబదాస్ సార కృష్ణ, భ్రమ్మనంద రెడ్డి పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల శ్రేయస్సే బిఆర్ఎస్ లక్ష్యం

-కార్మికుల సమావేశం మాట్లాడిన జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్

మదనాపురం మార్చి 16 (యదార్థవాది)

కార్మికులందరికీ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్, మార్కెట్ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి అన్నారు.మదనాపురం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు గురువారం ఆయా గ్రామాల తాపీ కార్మికులు, హమాలీ కార్మికులు, డ్రైవర్ లతో సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాలపై మాట్లాడారు. ప్రతి ఒక్క కార్మికుడు బిఆర్ఎస్ కేవిలో సభ్యత్వాలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. అలాంటి వారికీ ప్రమాదవశాత్తు ఏమైనా జరిగిన ఇన్సూరెన్స్ వర్తించేటట్లు, కుటుంబాలకు అండదండలు కల్పించేందుకు బిఆర్ఎస్ కృషి చేస్తుందన్నారు.శుక్రవారం నుండి మండలంలోని గ్రామాలను పర్యటించి కార్మిక విభాగం కమిటీలు నిర్వహిస్తామని,చివరకు మండల కమిటీ కోసం శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుని ఆహ్వానించనున్నట్లు వెల్లడించారు. కార్మికులందరూ ఐక్యతతో ఉంటూ ముందుకు సాగాలని సూచించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, మాజీ మార్కెట్ చైర్మన్ వెంకట్ నారాయణ, మండల కో అప్షన్ సభ్యులు చాంద్ పాషా, జిల్లా రైతు బందు సభ్యులు రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు నాగన్న యాదవ్, సత్యం యాదవ్, వెంకటేష్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాసులు, మనోజ్ కుమార్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి... శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు

-పాల్గొన్న మంత్రి సతీమణి వి శారద

మహబూబ్ నగర్ మార్చి 16 (యదార్థవాది)

మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ జన్మదినం సందర్భంగా మహబూబ్ నగర్ నియోజకవర్గంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు జరిగాయి. పలుచోట్ల మంత్రి పుట్టినరోజును పురస్కరించుకుని ప్రజా ప్రతినిధులు అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పట్టణంలోని ఎనుగొండలో ఉన్న అనాథా శ్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అభిమానులు కార్యకర్తల మధ్యన వి. శారద కేక్ కట్ చేశారు. విద్యార్థులకు పండ్లు, దుప్పట్లు, హీటర్లు పంపిణీ చేశారు. అనంతరం పిల్లలమర్రి రోడ్డులో ఉన్న అంధుల ఆశ్రమ పాఠశాలలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, నాయకులు శ్రీకాంత్ గౌడ్, చెరుకుపల్లి రాజేశ్వర్, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు మంత్రి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి విద్యార్థులకు పండ్లు దుప్పట్లు పంపిణీ చేశారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

మంత్రి శ్రీనివాస్ గౌడ్ జన్మదినం సందర్భంగా ఆయన సతీమణి వి. శారద పట్టణంలోని శ్రీనివాస కాలనీ శివాలయంలో, బస్టాండ్ వద్ద ఉన్న ఎల్లమ్మ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తెలంగాణ చౌరస్తా లో ఉన్న రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి సతీమణి వి. శారద ప్రారంభించారు. రక్తదానం చేసిన వారికి ఆమె ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామకృష్ణ, రాషద్ తదితరులు పాల్గొన్నారు.మంత్రి పుట్టినరోజు సందర్భంగా హన్వాడ మండల కేంద్రంలోని రైతు బజార్ వద్ద ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో మంత్రి సతీమణి వి. శారద హన్వాడ మండల కేంద్రంలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు శాంతా నారాయణ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేశారు.

పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు

మంత్రి పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని న్యూటౌన్, క్లాక్ టవర్, వీరన్నపేట డబుల్ బెడ్ రూమ్ కాలనీల వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సతీమణి వి. శారదతో పాటు కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు కార్య కర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శాంతా నారాయణ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ శ్రీహిత పాలకొండలోని శిరిడి సాయిబాబా ఆలయంలో మంత్రి పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్, బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుదీప్, టిఆర్ఎస్ నాయకుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన

దేవరుప్పుల మార్చి 16 (యదార్థవాది)

దేవరుప్పుల మండల కేంద్రంలోని బాలయేసు పాఠశాలలో కరెస్పాండెడెంట్ జేసురాజు అధ్వర్యంలో వార్షిక రోజు సందర్భంగా విద్యార్థులచే ప్రతిభ,విజ్ఞానశాస్త్ర ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పాల్గోని విద్యార్థులు చేసిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన గురించి అడిగి తెలుసుకున్నారు.అందుకు విద్యార్థులు చేసిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనను ప్రజా ప్రతినిధులకు క్లుప్తంగా వివరించారు. ఈసందర్భంగా విద్యార్థుల ప్రతిభకు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,ప్రజలు ముగ్ధులయ్యారు.

అనంతరం ఈకార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.పాఠశాల యాజమాన్యం,విద్యార్థులు కలిసి అదనపు కలెక్టర్ ను శాలువాతో సన్మానించి,పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాము, డిస్ట్రిక్ ఎగ్జాం కో ఆర్డినేటర్ అర్జున్ కుమార్,తహశీల్దార్ ఎడ్ల రవీందర్ రెడ్డి,జడ్పీటిసి పల్ల భార్గవి సుందర్ రామిరెడ్డి,ఎంపిపి బస్వ సావిత్రి మల్లేశం, ఎంపీడీఓ తాటి సురేష్,నీర్మల ఎంపిటిసి మేడ కల్యాణి వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బిబిజెఎస్ వైఎ మండల అధ్యక్షునిగా సంపత్

రామడుగు మార్చి16 (యదార్థవాది)

బేడ బుడగ జంగం స్టూడెంట్, యూత్ అసోసియేషన్ రామడుగు మండల అధ్యక్షునిగా పురాణం సంపత్ ని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి యాదగిరి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి యాదగిరి, కళ్లెం విజయ్ సిద్దార్థ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే కులానికి, ముఖ్యంగా యూత్ కి ఎల్లవేళలా తనవంతు సేవలు అందజేస్తానని తెలిపారు.

వాతావరణ ఆధారిత... వ్యవసాయంతోనే అధిక లాభాలు

బోయినిపల్లి,మార్చి16 (యదార్థవాది)

జగిత్యాల పొలాస వ్యవసాయ కళాశాలలో వ్యవసాయశాస్త్ర విద్యను చివరి సంవత్సరం చదువుతున్న బదుగురు వ్యవసాయ కళాశాల విద్యార్థినిలు గ్రామీణ వ్యవసాయ పని అనుభవ పథకంలో భాగంగా కరీంనగర్ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తల పర్యవేక్షణలో మండలంలోని కోరెం గ్రామంలో శిక్షణ పొందుతున్నారు. ఈ శిక్షణలో భాగంగా విద్యార్థినులు గ్రామంలోని రైతులతో మమేకమై సాగు రంగంలో వస్తున్న నూతన సాంకేతికతను వివరించి, వాటిని పాటించే దిశగా రైతులను ప్రోత్సహిస్తున్నారు. వాతావరణ ఆధారిత వ్యవసాయంతో అనవసరమైన సాగు ఖర్చులను తగ్గించుకొని, అధిక లాభాలను ఆర్జించవచ్చని వ్యవసాయ విద్యార్థినిలు రేష్మ,శ్రీయ,వినీల తెలిపారు. వాతావరణ ఆధారిత వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలానే ఉద్దేశ్యంతో గ్రామంలోనే వ్యవసాయ సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేసి గ్రామంలోని పంట పొలాల్లో వాతావరణ మార్పులతో పాటుగా ప్రస్తుతం వస్తున్న చీడ పీడలు, వాటి నియంత్రణ గురించి అలాగే రోజు వారీ వర్షపాతం,తేమ,ఉష్ణోగ్రత, తుఫాను హెచ్చరికలు వంటి వాతావరణ వివరాలను రైతులకు ఎప్పటికప్పుడు తెలియపరుస్తున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ విద్యార్థుల కృషిని గ్రామంలోని పలువురు రైతులు అభినందిస్తున్నారు.

తైక్వాండో పోటీల్లో శ్రీకాకుళం విద్యార్థుల ప్రతిభ

శ్రీకాకుళం మార్చి 16 (యదార్థవాది) రాష్ట్ర తైక్వాండో పోటీల్లో సిక్కోలు పాగా వేసింది. విశాఖపట్నం జిల్లా ఎలమంచిలి లోని వైఎస్సార్ ఇండోర్ స్టేడియం వేదికగా 40వ ఏపీ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్, కేడెట్స్ బాలబాలికల తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు ఈనెల 10 నుంచి 12వ తేదీ వరకు జరిగాయి. ఈ పోటీల్లో శ్రీకాకుళం జిల్లా క్రీడాకారులు పతకాల పంట పండించారు. ఈ పోటీల్లో ఆరు బంగారు, మూడు రజత, మరో ఏడు కాంస్య పతకాలతో కలిపి మొత్తం 15 పతకాలు సాధించి శభాష్ అనిపించారు. అలాగే ఓవరాల్ ఛాంపియన్ షిప్ విభాగంలో నిశ్చిత్ తృతీయ స్థానంలో నిలవడం విశేషం. తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ శ్రీకాకుళం చైర్మన్ ప్రధాన కార్యదర్శి కొమర భాస్కరరావు పర్యవేక్షణలో జిల్లాలో గత రెండున్నర దశాబ్దాలుగా క్రీడా కారులకు శిక్షణ అందించి ఉన్నతంగా శిక్షణ అందిస్తున్నారు. క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులగా తయారు చేస్తున్నారు.

జాతీయ పోటీలకు 6గురు ఎంపిక

ఇదిలా ఉండగా జాతీయ తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలకు జిల్లా నుంచి రికార్డు స్థాయిలో ఆరుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. రాష్ట్ర పోటీల్లో బంగారు పతకాలు సాధించిన డి.తేజేష్, పి.యుషిత, ఎ.ఫణికాంత్ కుమార్, టి.దిలీశ్వర్రరావు, జి.హేమచందన్, జి.రిథిక్ లోహిత్ ఈ ఆరుగురు క్రీడాకారులు ఈనెల 28 నుండి 31 వ తేదీ వరకు రాజస్థాన్ లో జరిగే జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో ప్రాతినిధ్యం వహించనున్నట్లు తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ కొమర భాస్కర్ తెలిపి చేశారు. కోచ్ మేనేజర్లుగా కుంటి తారక రామా, లక్ష్మణరావు, ముద్దాల శిరీష, ధనలక్ష్మి వ్యవహరించి సిక్కోలు కీర్తిని చాటి చెప్పారు. కాగా ఆల్ ఇండియా ఓపెన్ తైక్వాండో పతకాల పంట పండించడం పట్ల నరసన్నపేట పట్టణానికి చెందిన రాష్ట్ర ఒలింపిక్ అధ్యక్షులు, నరసన్నపేట సీనియర్ ఎమ్మెల్సీ ధర్మాన కృష్ణదాస్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంత్రాల సాంబమూర్తి, ముఖ్య సలహాదారులు పి.సుందర రావు, జిల్లా పీఈటీ సంఘ నాయకులు ఎంవీ రమణ, పోలినాయుడు, వీఫ్ కోచ్ ఎం. మధుసూదన, జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెడ్డి శివకుమార్, క్రీడా సంఘాలు, శ్రీకలీమానులు తదిత రులు హర్షం వ్యక్తం చేశారు. సబ్ జూనియర్ విభాగంలో డి. తేజేష్ (16 కేజీల విభాగంలో) బంగారు పతకం, పి.యుషిత (26 కేజీల) బంగారం పతకం, కాంచట్ విభాగంలో ఎ.ఫణిక్ కుమార్ (33 కేజీలు) బంగారం పతకం, టి. దిలీశ్వర్రరావు (37 కేజీలు) బంగారం పతకం, జి.హేమచందన్ (45 కేజీలు) బంగారం పతకం, జి. రిథిక్ లోహిత్ (57 కేజీలు)లు బంగారు పతకాలు సాధించారు. వివిధ కేటగిరీల్లో అర్.తన్మయి, వి. చాతుర్య, ఎ. దేవి ప్రసాద్ రథత పతకాలు దక్కించుకోగా పి. గగన్, వి.యుషిత్, జి. రోహిత్, ఎస్. శ్రీకాంత్ కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు.

ఇంటింటికి కాంగ్రెస్ కరపత్రాలు

లవంగిరి మార్చి 16 (యదార్థవాది) మండల పరిధిలోని గొంధ్రియల గ్రామంలో టిపిసిసి మాజీ అధ్యక్షులు నల్లారి ఎంపీ ఉక్కు కుమార్ రెడ్డి పిలుపుమేరకు టిపిసిసి ఉపాధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్సీ ఉత్తమ పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు హోమ్ సే హోమ్ జోడో అభియాన్ పాదయాత్ర మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించినారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఇంటింటికి పంచి రాహుల్ గాంధీ ఇచ్చిన సందేశాన్ని, అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కొండపల్లి నాని థ్రూ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట రెడ్డి , గ్రామ శాఖ బాబురావు వెంకటయ్య, వినయ్, శేషయ్య రమేష్ కాళి, గామకోటయ్య, రాజు, వేణు వీరయ్య, వీరా హటియ నాయక్ తదిత రులు పాల్గొన్నారు.

ఘనంగా అమరజీవి జయంతి

చిలకలూరిపేట మార్చి16 (యదార్థవాది) ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహా పురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా చిలకలూరిపేట పట్టణంలోని ఎన్ఆర్ఐ సెంటర్ నందు వానిపి క్లబ్ వారు పొట్టి శ్రీరాములు విగ్రహము నకు పూలమాలలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మున్సిపల్ చైర్మన్ షేక్. రఫీని పాల్గొని పూలమాలలు వేయడం జరిగినది. ఈ కార్యక్రమం నందు వానిపి క్లబ్ అసోసియేషన్ సెంబర్స్ పాల్గొన్నారు.

జనసేన జెండా ఎగరడం ఖాయం

ఇంటింటికి జనసేన సిద్ధాంతాల ప్రచారం

చిలకలూరిపేట మార్చి16(యదార్థవాది) నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాల యంలో వీడియో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పార్టీన్ష ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి తోట రామకృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవ సభ విజయవంతం చేసిన చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన పార్టీ కార్యకర్తలకు అభిమా నులకు ధన్యవాదాలు తెలిపారు. 2024 జనసేన ప్రభుత్వం సాధించడానికి జనసేన నుండి ఒక ఉడాహరణ అని, రాబోవు రోజుల్లో చిలకలూరిపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి, జనసేన పార్టీ సిద్ధాంతాలు ప్రతి గడపకు చేరవేసి రాబోవు 2024 ఎన్నికలలో చిలకలూరిపేటలో జనసేన పార్టీ జెండా ఎగరవేసే దిశగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, చిలకలూరిపేట మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్ ఖాన్, చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు షేక్ మునీర్ హుసేన్, సూర్య, కరిముల్లా పాల్గొన్నారు.

నూతన జంటను ఆశీర్వదించిన జాన్ సైదా



ఎర్రపాడు మార్చి 16(యదార్థవాది) ఉయ్యపాలెం గ్రామములో పల్లపు మునలయ్య కుమారుని వివాహ కార్యక్రమములో జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా పాల్గొని వధువరులను ఆశీర్వదించారు.ఈ వేదుకలో వైస్సార్సీపీ నాయకులు చల్లా యజ్ఞేశ్వరరెడ్డి వి వి రెడ్డి కారంచేల విజయభా స్కరరెడ్డి షేక్ కరిముల్లా మానుకొండ శేషారెడ్డి వైస్ కరిముల్లా నకరికంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నర్సింగరావును అభినందించిన ఎమ్మెల్యే

పెద్దపూడి, మార్చి 16 (యదార్థవాది) ఉప్పల్ ఎమ్మెల్యే నివాసంలో చిలుకా నగర్ డివిజన్ ఎన్ సి మాదిగ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షునిగా ఎన్నుకుంది సర్పంగారావు నియమితులైన సందర్భంగా వారిని శాలువ తో సత్కరించి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అభినందనలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో సంఘం నూతన కార్యవర్గం సభ్యులు మోగిలి పాక రాంచెందర్, అంతోగల అశోక్, కురెల్లి యాదగిరి, చాతల యాదగిరి, తోగ సుదర్శన్, కాగిగంటి అంజనేయులు, ఎరవెల్లి పల్లయ్య మరియు టీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనపంల్లి వెంకటేశ్వర రెడ్డి, గద్దం రవికు మార్, గరిక సుధాకర్, గరి మధుసూదన్ రెడ్డి, కొంపల్లి రవీందర్, కృష్ణారెడ్డి జెనిత్ రాజు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

పటాన్ చెరు,మార్చి 16 (యదార్థవాది) ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తి పారదర్శకతతో అమలు చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 127 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన ఒక కోటి 27 లక్షల రూపాయల విలువైన చెక్కులను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎర్రాబెల్లి చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే మొట్ట మొదటి సారిగా నిరుపేద కుటుంబాల్లో ఆడబిడ్డ పెళ్లి భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. పథకాల అమలులో అవినీతికి తావు లేకుండా పూర్తి పారదర్శకతతో పని చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ మేఘాపాల్ రెడ్డి జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,వైస్ ఎంపీపీ నప్ప శ్రీనివాస్ తహసిల్దార్ పరమేశం, ఎంపీటీసీ ఐలోల్ల ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

రాజేంద్రనగర్ మార్చి 16 (యదార్థవాది) కార్పొరేట్ వైద్యం చేయించుకోలేక ఢీనావస్థలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో దోహదపడుతుం దని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.నార్సింగి మున్సిపాలిటీ కోకాపేట్ గ్రామానికి చెందిన కట్టెల రమేష్ రూ 60 వేలు దున్న పర్వముక్త రూ.15500 సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కోకాపేట్ 'వద్ద కార్పొరేటర్ శివారెడ్డితో కలిసి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చరవచం ఆయన తుందన్నారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వము అందజేస్తున్న పథకాలను సద్విని యోగం చేసుకోవాలని కోరారు.నార్సింగి మున్సిపాలిటీ టీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథ్ యాదగిరి సునీల్ ఆర్ క్రీకాంత్ ఉన్నారు.

విద్యార్థులకు వాలీబాల్ కిట్ల పంపిణీ

బుర్జంపాడు మార్చి 16 (యదార్థవాది) రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో బూర్గంపాడు మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామ జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన ఐటీడీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత విద్యార్థినీ విద్యార్థులకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేసి క్రీడాకారులంగా రాణించాలని స్కూల్ స్థాయి నుంచే క్రీడల పై అసగాహన కలిగి ఉండాలని క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అరోగ్యంగా ఉండటానికి క్రీడలు చాలా అవసరమని చిన్న వయసులోనే విద్యార్థులకు హార్ట్ఎటాక్ లు రావడం అనారోగ్య సమస్యలతో బాధపడటం ఇటువంటి సంఘటనలు విద్యార్థినీ విద్యార్థుల జీవితాల్లో అరుదుగా చూస్తున్నామని విద్యార్థు లకు సూచించారు. అనంతరం కళాశాల ప్రి ఈ టి ఉపాధ్యాయురాలికి వాలీబాల్ కిట్లను అందజేసి విద్యార్థులను మండల స్థాయి,జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి,వరకు ప్రతిభ కనవరచేలా ప్రోత్సహించాలని జడ్పిటిసి శ్రీలత హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ఇంతటి ప్రోత్సాహాన్ని అందించిన విసకాకి నియోజకవర్గ ఎమ్మెల్యే రేగా కాంతారావుకి ప్రత్యేక కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్న నారు బి ఆర్ యస్ నియోజకవర్గ పరిశీలకులు మేదర లక్ష్మీనారాయ ణరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు కొండెర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు కొంపా వెంకటేశ్వర్లు,పీఈటి ఉపాధ్యాయుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ లోకి భారీగా చేరికలు

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ మార్చి 16 (యదార్థవాది) రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృ ద్ధిని చూసి భారీగా మైనార్టీ పార్టీలో చేరడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మైనార్టీ నేతలు మహమ్మద్ గౌస్ నేతృత్వంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో మైనారిటీ మహిళలు పదుపులు చేరారు.వీరందరికీ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని కులాల ప్రజలకు సమస్యాల పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయని రానున్న ఎన్నికల్లో మళ్లీ రాజేంద్రనగర్ గడ్డపై బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మైనారిటీ నేతలు కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో శ్రీమంతం

సర్పంచ్ ఆంగోత్ సరోజ

దొర్నపల్, మార్చి 16, (యదార్థవాది) పోషక ఆహారం గుడ్డు ఉనలం వలన తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారు. ప్రభుత్వం గర్భిణీ స్త్రీల కోసం సామూహిక శ్రీమంతం కార్య క్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు , ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ప్రసవించాలని సూపర్వైజర్ వెంకటరమణ అన్నారు. గురువారం మండలంలోని తోగ్గ తండా గ్రామంలో తేజావత్ శారద అంగన్వాడి సెంటర్ లో గ్రామ సర్పంచ్ ఆంగోత్ సరోజ చే చందావత్ ప్రవీణ్నాయక్ శ్రీమంతం చేశారు, కార్యక్రమానికి మండల అంగన్వాడి సూపర్వైజర్ వెంకటరమణ హాజరై మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ అంగన్వాడి సెంటర్ ను తమవిగానించు కోవాలని అంగన్వాడి సెంటర్ ద్వారా పిల్లలకు విద్యా బోధనతో పాటు గర్భిణీ స్త్రీలు ఎలాంటి ఆహారం తీసుకోవాలి ఎటా ఉండాలనే కోగ్గతులు అంగడి పాఠ సెంటర్లో చెపుతారని, సర్పంచ్ సరోజ మాట్లాడుతూ పుట్టబోయే పిల్లలు తల్లుల ఆరోగ్యము సురక్షితంగా ఉంటాయని అంగన్వాడి కేంద్రంలో పిండి పదార్థాలు మరియు గుడ్డు పప్పునిచొగాం చేసుకోవాలని చిరు ధాన్యాలపై అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ లలిత, పంచాయతీ కార్యదర్శి నాగమ్మ, ఉప సర్పంచ్ శ్రీను, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు గ్రామ పెద్దలు అంగోత్ వెంకన్న, గ్రామ ప్రజలు తదితరులు హాజరైనారు.

ప్రగతి నగర్ లో పర్యటించిన కార్పొరేటర్

రామంతపూర్ మార్చి 16 (యదార్థవాది) ప్రగతి నగర్ లో రామంతపూర్ కార్పొరేటర్ బందారు శ్రవణి జలమండలి అధికారులతో కలిసి గురువారం విస్తృతంగా పర్యటించారు. కాలనీలో కొత్త సివరేజ్ లైన్ కోసం ఏర్పాటు కోసం చేపట్టే కార్యక్రమాల గురించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరే టర్ మాట్లాడుతూ ప్రగతి నగర్ లో శ్వరలోనే సివ రేజ్ ప్రాబ్ లైన్ ఫారంభిస్తా మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బందారు వెంకట్నాథ్, జలమండలి మేనేజర్ రవీందర్, సూపరైజర్ శివన్, సాగర్, కాలనీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, వెంకట్ రావు యాదంరి రెడ్డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

దేవస్థాన సేవా సమితిపై... ఎండోమెంట్ కమిషనర్ కు ఫిర్యాదు

హైదరాబాద్, మార్చి 16 (యదార్థవాది) : అంబర్ పేట దేవస్థాన సేవా సమితిలో మహిళలకు సభ్యత్వం కల్పించాలని బిజెపిఎస్ సీనియర్ నాయకులు దాక్షర్ సులోచన, ఏజే సుధాన గంగపుత్ర, తంగోడిపల్లి పద్మని సిహెచ్ రాజ్యలక్ష్మి, బంగారు బాలమణి,లక్ష్మిలు దివాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ అదనపు కమిషనర్ కృష్ణవేణిని బొగ్గులు కుంట లోని కార్యాల యంలో వారు కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు.అంబర్ పేట దేవస్థాన సేవాసమితిలో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని,75 ఏళ్ల వైతిల స్థాపించిన దేవస్థాన సేవాసమితిలో ఇప్పటివరకు ఏ ఒక్క మహిళకు సభ్యత్వం ఇవ్వలేదని వారు ఆరోపించారు. అమ్మవా రికి బోనం సమర్పించి, సాకపోసే మహిళలకు అంబర్ పేట గ్రామ పెద్దలు దేవస్థాన సేవా సమితిలో సభ్యత్వం ఇవ్వకుండా అవమాన పరుస్తున్నారని వారు ఘనత వ్యక్తంచే ర్చొన్నారు. ఈ నెల 26న దేవస్థాన సేవాసమితికి ఎన్నికలు నిర్వహిస్తున్నారని, ఎన్నికలకు ముందే దేవస్థాన సేవా సమితిలో మహిళలకు సభ్యత్వం ఇచ్చి ఓటు వేసే అవకాశం కల్పించే విధగా దేవాదాయ ధర్మాదాయ శాఖ దేవస్థాన సేవా సమితి పెద్దలకు ఆదేశాలు జారీ చేయాలని వారు విజ్ఞ ప్తి చేశారు.

మహిళలకు సభ్యత్వం కల్పించిన తరువాతనే.. ఎన్నికలు నిర్వహించాలి

పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

కోరుకొండ మార్చి 16 (యదార్థవాది) కోరుకొండ ఆర్యవైశ్య సేవా స ం ఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 122వ జయంత సందర్భంగా నిర్వహిం చారు. కోరుకొండ అల్లూరి సీతారామరాజు జంక్షన్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘ సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పొట్టి శ్రీరాములు ఏకగ్రతీతియుడు అని అంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి, అమర జీవి అయిన మహా పురుషుడని, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూత మైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సేవా సంఘ సభ్యులు భొందర చందు, గ్రంధి రాజు, నారదర్ల గోపి, సత్తిమి, శివ, ఓలేటి సూర్యనారా యణ మూర్తి, రాజా మండు, తదితరులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.